# స్నానసుందరి



శ్రీయుత విశ్వనాథ సత్యనారాయణ గారు బి. ఏ., 'జయంతి' సంపాదకులు.

ఆ చెలి వచ్చి తా జలకమాడిన యంతటిసేపు కృష్ణవే
ణీచలదూర్మికల్ రసధునీ పరినర్తనవైఖరిన్ సుధా
రోచులు క్రుమ్మరించినవి ప్రోవులు వడ్డ వెలందినవ్వులే
పూచెను పూవులై తరగముత్తములన్ వెలిగించు వెన్నెలై.

ఈ నదికూడ స్త్రీప్రకృతియే మఱియింతటి కాముకత్వమే
లో నెఱమేనఁ జీరతడి నొత్తుకొనన్ తరుణీపయోధరా
గ్రాన పయస్సుధావలయకంబుల గాటపు కౌగిలింతలో
పూను సతీకపోలతలముక్ చెమరించిన యట్లు నిల్చెదన్.

నానయనంబు లీసుదతి నాని ననుంబులకల్ ఘటించి న
ల్లైన తనూలతన్ మరగి యచ్చటినుండి మరల్చరావు, ల
జ్జానికురుంబమైన చెలిసన్ననిచీరచెఱంగు మై పరి
త్రాణము గాగ లాగికొని దాచగ లేదు తనూవిలాసమున్.

తనివిగ కృష్ణలో జఘనదఘ్నముగా నిలుచున్న యీ వినూ
తన మధురత్రపాపులకితాంగి సముద్భవదర్థ మప్సరో
జనమును బోలెనై యనిమిషత్వము తెచ్చెడి పొమ్ము నాకు నా
తనువున వేయికన్నులను దాల్చిన యట్లయితిం బొరిం బొరిన్:

ఈ మృదుదేహ నన్ పులకరింపగచేసిన శ్రీ మనోహర
శ్యామల మూర్తి చీరతడి వ్యక్తములైన తనూవిలాస రే
ఖామదనావతారము చకచ్చకితద్యుతి మద్విలోచన
శ్రీ మదరేఖ తా ననుసరించును బో తనసిగ్గుత్రోవలే.

జలమున మున్గి యీ చెలియ చక్కని కాళులయందు నందెలు
బలె పెనవైచి తజ్జఘనభాగము నాచి నెలంత నీటిలో
పల మునిగించి చిన్నిపడవన్ తనతోఁకఁ దెమల్చు పెన్తిమిం
గిలమువలెన్ జలాంతరిత కేళి యుగీభవితన్ భజించెదన్.

పలపల మూగు నీలమధువ్రపకరంబుల పట్టువోని యీ
చెలి జడచుట్టులో నొదిగి చేరద క్రొత్తతలంటుకొన్న పెం
డిలికొడుకైన కేటికరణిన్ తలముంచని లేతయీడు కో
డలు తన క్రొత్త పూవులజడన్ మఱిడాగిన నన్నెఱుంగదే.

నిలచిన సేతుబద్ధమగు నీటివలెన్ నడువన్ ప్రవాహమై
వెలలిన నీటివోలె చిఱువెచ్చన చూచిన జాముప్రొద్దు చా
యల నులివెచ్చనౌ తరగలాడిన నీటివలెన్ లతాంగి తా
కిలకిల నవ్వినన్ శిలలు గీరిన నీటివలెన్ కనంబడున్.

మఱిపొరపాటు ప్రబ్బెనుసుమా మృదుశైవల కుంతలంబులన్
జతనుగ మీనుకన్నుల లసత్తరలాచ్ఛ తరంగదృక్కులన్
తతపరిషిక్త దేహమున తా చనుదెంచెనొకో జలాధిదే
వత మఱికాక యేల కనవచ్చును కామినిలో ద్రుతత్వముల్.

నాకవితన్ విశాలజఘనా! ఒక యాచితి లేదు భావలే
దాకృతిలేద యూరక రసాత్మత నే స్రవియించిపోదు నీ
వాకృతి యందమాచిన రసాత్మవు నీకును నాకభిన్నతా
శ్రీ కల కల్గినన్ పులకరించెను పొమ్ము రసప్రపంచముల్.